# వింత ఆకృతి

"నీకేమి అపకారం చేశాను? ... నన్నెందుకు వేధించుకు తింటావు? — " అగాధంలోంచి ఒక బొంగురు గొంతు అయిష్టంగా పైకి ఉబికింది. కారుచీకట్లు నల్లత్రాచులకుమల్లే ఆ అగాధంలో సుళ్ళు తిరిగి, ఏదో అస్పష్టమైన ఆకారాన్ని దాలుస్తున్నాయి.

ఏవో దుస్తులు, శూన్యంలో, గిరగిర తిరిగి, ప్రాణం పోసుకోడానికి ప్రయత్నిస్తున్నాయి. నిజస్వరూపాన్ని దాల్చడానికి యమయాతన పడుతున్నాయి. కదలికతో చూపుల్ని చెదరగొడుతున్నాయి. తృటికాలానికి చలనం క్రమంగా స్తంభించింది. వెడల్పాటి గీతల బుష్ షర్ట్, ప్యాంటు, (నైటు సూటు) నిలువునా మానవాకృతితో కళ్ళెదుట నిలిచాయి. మొహమూ, ముంజేతులూ, పాదాలు కనపడటం లేదు. నిదానించి చూచాను. కాని లాభంలేక పోయింది. అంధకారంలో విలీనం కాలేదు కదా? ఏమో?...

వదన రహితమైన ఆ వింత ఆకృతిని చూచి, శరీరం గడ్డ కట్టుకుపోయింది. ఆపాదమస్తకం కంపించిపోతూ, "ఎవరు" అని భయంకొద్దీ గట్టిగా అరిచాను ...

"నేను ప్రపంచానికి దూరంగా, అపరిచితంగా వుండదలచాను. నాపై యితరులు ఆసక్తి చూపితే, నేను భరించలేను. నా బ్రతుకు నన్ను బ్రతకనిస్తే ఎంతో సంతోషిస్తాను.

ఒక్కొక్కటే మాట బరువుగా అగాధంలోంచి పైకి వెకిలింది. ఆ వింత ఆకృతి వింతధోరణి నన్ను మరీ భయవిహ్వ లుడిని చేసింది. ఎందుకో నా గొంతుకలో హనుమద్దండకం గురగురలాడింది. శాకినీ....డాకినీ...అయినా, ఆ వింత ఆకృతి చలించలేదు. నిర్లక్ష్యంతో వదనరహితమైన చీకటి నవ్వు నవ్వింది.

అగాధంలోని చీకటి పాములు అమాంతంగా నన్ను ముసురుకున్నాయి.

శరీరంపైన పాకుతూ చీకటి నాలుకలతో నన్ను తడుము తున్నాయి. హృదయాన్నీ, ఆత్మనీ, చుట్టి వేస్తున్నాయి.

"కొందరికి క్రాస్‌రోడ్‌కి మల్లే హడావుడిగా తను జీవితాల్ని గడపడమంటే ఏమాత్రం యిష్టముండదు. ఆవే శాల్ని, ఉద్రేకాల్ని అణచుకొని, ప్రశాంతంగా ఏకాంతంలో నివసించాలని ఉంటుంది."

పిస్టల్ గుండ్లకి మల్లే ఒక్కొక్కమాటే నా హృదయం లోకి దూసుకుపోతున్నవి. ఎందుకో, "ఇతను 'సహాయ్' కాదు గదా?" అనే స్ఫురణ అఘాటుపాటున కలిగింది.

"ఇంతకీ మీ రెవరు?" మొండి ధైర్యాన్ని చిక్క బట్టుకొని, తిరిగి గట్టిగా అరిచాను.

"నే నెవ్వరైన్నతే మీ కెందుకు. పరిచయాలూ, స్నేహి తాలూ, ఆపేక్షలూ, ప్రేమలూ, అనవసరంగా కల్పించు కొని, లంపటంలో పడి, జీవితాన్ని దుఃఖభాజనం చేసుకో వద్దని చెప్పడానికి వచ్చాను." చీకటి నూతిలోంచి బొంగురు ధ్వని మారుమ్రోగింది.

ఎందుకో ఆ వింత ఆకృతి, వింత హృదయం, జీవితంలో బలంగా దెబ్బ తిన్నట్లు తోచింది.

ఆ వింత ధోరణి, ఆ వింత ఆకృతిని అమాంతంగా పట్టి ఇచ్చింది.

సందేహం లేదు, అతను ముమ్మాటికీ సహాయే—

"మీరు 'సహాయ్' కాదుగదా?" తరతరాల ధైర్యాన్ని కూడదీసుకొని ప్రశ్నించాను.

"అయితే కావొచ్చు, కాని కాదనుకోవడమే చాలా మంచిది" ఎందుకో ఈ సారి ఆ కంఠధ్వని తేలికగా తోచింది. జవసత్వా లుడిగిన మనిషి మాట్లాడు తున్నట్లనిపించింది.

"మీరు నిజంగానే 'సహాయ్' అయితే నేటికి నా పుణ్యాం ఫలించినట్లే." మొక్క-బోయిన తీర్థం ఎదురు పడి నట్లనిపించి, వెదక దలచిన పెన్నిధి కాలికి తాకినట్లు తోచి, హృదయం ఎగిరి గంతు వేసింది.

"ఎందువల్ల?"

ఆ చీకటి గొంతు చీకటి ప్రశ్న నన్ను త్రుటికాలం వరకు ఇబ్బంది పెట్టింది.

"మీరు ప్రపంచంతో ఏ సంబంధం లేకుండా, బ్రతకడం నన్ను మొదట ఆకర్షించింది. ఆ తరువాత మిమ్మల్ని గూర్చి స్నేహితుల ద్వారా ఎన్నో విషయాలు తెలుసు కున్నాను. ఒక్కొ-క్క- విషయమే తెలుసుకున్న కొద్దీ మిమ్మల్ని కలుసు కోవాలనీ, మీ స్నేహం సంపాదించాలనీ మనస్సు ఉవ్వి ళ్లూరింది."

"ప్రపంచంలో ఎందరో వ్యక్తులు, నిర్లిప్తంగా, జీవి తంలో ఏ ఆసక్తి లేకండా బ్రతుకు నీడుస్తున్నారు. వారందరినీ

తెలుసుకోని, వారందరి స్నేహం సంపాదించడం నీకు సాధ్యమవుతుందా?”

“సాధ్యం కాకపోవచ్చు — కాని దగ్గరలో వున్న వారిని మాత్రం, స్నేహం చేసుకోవడం సాధ్యమే నని నా ఉద్దేశం.”

“అనిర్లిప్తజీవితానికి, నీవు ఒక అడ్డంకి, అని, భావిస్తే?”

ఆ బొంగురు ప్రశ్నకి, ఎంత ఆలోచించినా, ఏమీ సమాధానం దొరకలేదు.

“ఆశా నిరాశలు సుఖదుఃఖాలు, నిమ్నోన్నతాలు. ఈ ద్వంద్వా లన్నిటికీ అతీతంగా నిలిచి, మీరు జీవితాన్ని ఎల్లా గడప గలుగుతున్నారో ఆలోచిస్తే, ఎంతో ఆశ్చర్య మేస్తుంది.”

“ఈ రహస్యాన్ని కనుక్కోవడం కోసమేనా, మీరు నా స్నేహాన్ని అభిలషించింది?”

“అభిరుచులు ఏకమైనప్పుడే కదూ, మనం ఒక వ్యక్తి స్నేహాన్ని కోరేది?”

“అభిరుచులపైన ఆధారపడే స్నేహాలు ఎక్కువకాలం నిలువ లేవు — అభిరుచులు భిన్నం కావడంతోనే, ప్రాణ స్నేహితులు కూడా విడిపోవడం తథ్యం.”

“అయితే, చిరకాలం మనగలిగే మిత్రత్వానికి, పునాది ఏదై ఉండా లంటారు?”

“మేధస్సు పునాదిగా ఉండాలని నేను అంటాను — మేధస్సు ద్వారా ఏర్పడే స్నేహాలు కలకాలం నిలువ గలుగుతా యని నా ఉద్దేశం.”

వింతఆకృతి, వింతభావాలు నన్ను ఉక్కిరి బిక్కిరి చేశాయి.

"ఒక వ్యక్తి వింత పరికృతి, ఇంకొక వ్యక్తికి నచ్చుతుంది. అప్పుడు ఆ ఒకరిస్నేహాన్ని ఇంకొకరు అభిలషించడం, ఆ స్నేహంకోసం ఆందోళన చెందడం, అది సహజమనే నా ఉద్దేశం."

"కాని ఆ ఆందోళన, ఆ వింతవ్యక్తి హృదయంలో ప్రతిధ్వనించకపోతే?"

"నిజమే, ప్రతిధ్వనించకపోతే ఏమవుతుంది? ఆ ఇంకొక వ్యక్తి జీవితం దుఃఖభాజనం అవుతుంది—అంతే."

ఎందుకో ఆ పరిస్థితి నాకు భయంకరంగా తోచింది.

"నాకు పరిచయాలు, స్నేహితాలు, సానుభూతులపైన ఏమాత్రం నమ్మకం లేదు. ఆశయాలు ఆదర్శాలంటే కూడా నాకు ఏమాత్రం గిట్టవు. ప్రవాహంలో పూచికపుల్లకుమల్లే ఎటో కొట్టుకుపోతున్నాను. అట్లా కొట్టుకుపోవడమే నా జీవితాశయమని భావించి, తదనుగుణంగా నా జీవితాన్ని మలచుకుంటున్నాను. కాగా, నాకు నచ్చిన పద్ధతిని నేను నడుచుకుంటున్నాను. నేను అనుమతిస్తే తప్ప, నా జీవితంలో ఇంకొకరికి జోక్యం గాని, ప్రవేశం గాని ఉండకూడదు. నా బ్రతుకు నన్ను బ్రతకనిస్తే, నాకదే పదివేలు. ఈ ప్రపంచాన్ని అంతకన్నా ఎక్కువ నేనేమీ కోరను."

ఆ వింత ఆకృతి వింత హృదయం, ఎంత బలంగా దెబ్బ తిన్నదో, కరడు కట్టి శిలగా మారడానికి, ఎన్ని నిట్టూర్పులు, ఎన్ని కన్నీటి కాల్వలు, ఎన్ని తుఫానులు, ఎన్ని సముద్ర

ఘోషలు, ఆ హృదయంలో ఇంకిపోయాయో, అలా పాషాణంగా మారడానికి.

అధాటుపాటున చీకట్లు దట్టమైనాయి. చిక్కని చీకట్లు అలలు అలలుగా కళ్ళ పాపలకి కొట్టుకున్నాయి. ఆ తాకిడికి తట్టుకోలేక కళ్ళు మూసుకున్నాను.

కొద్దిగా తేరుకొని కళ్ళు తెరిచే సరికి, ఆ వింత ఆకృతి ఎక్కడా కనపడలేదు.

దిగ్గున పక్కమీది నుంచి లేచాను. శరీరమే కళ్ళుగా మార్చి, ఆ వింత ఆకృతి కోసం, పడకగదంతా, గుండెల దడతో కలయచూచాను. బెడ్‌లాంప్ వెలుతురు వెలవెలబోతున్నది. పడకగదిలోని ఒక్కొక్క వస్తువే చీకటి తెరలని తొలగించుకొని విస్పష్టమైన ఆకారాన్ని దాలుస్తున్నది. గట్టిగా కళ్ళు నులుముకున్నాను. అయినా, గదిలో ఎక్కడా సహాయ్ కనపడలేదు.

కల కరిగింది. తలవని తలంపుగా, అగాధంలోంచి తీరానికి వచ్చిపడ్డాను. గదిలోని గడియారం ఉదయం ఆరు గంటలు కొడుతున్నది.

ఎందుకో వెంటనే సహాయ్‌ని చూడాలని హృదయం మారాం చేసింది. "నీకూ అతనికీ సంబంధ మేమిట"ని మెదడు ఒక పిచ్చి ప్రశ్న వేసింది. "నీకు అర్థంకాదు లెమ్మ"ని హృదయం ఈసడించుకుంది. "అయితే, నీ యిష్టమ"ని మెదడు మౌనం వహించింది.

శరీరం కదిలింది. వేగంగా కాలకృత్యాలు తీర్చుకుంది. ఉదయం టీ అయినా తీసుకోకుండా ఇంట్లోనుంచి బయల్దేరింది.

కాళ్ళు ఉద్వేగంగా ముందుకు సాగుతున్నాయి. అవయవాల కదలికకు, మెదడు చురుకుగా పనిచేయడం మొదలు పెట్టింది.

సహాయ్‌ని గూర్చి పూర్వం మిత్రులు చెప్పిన సంగతు లన్నిటినీ, ఒక్కొక్కటిగా నెమరువేయడం ఆరంభించింది.

ఒక్కొక్క స్మృతి, హృదయాన్ని ఒక్కొక్క ఊపు ఊపింది.

"సహాయ్, ఇండియన్ ఏర్‌లైన్స్‌లో ఒక పైలట్."

"తాజ్‌మహల్ హోటల్‌లోని ఒక గదిలో అతని నివాసం."

"పెళ్ళికాలేదు"

"బంధువులుకాని, స్నేహితులుకాని ఎవ్వరూ వున్నట్లు కనపడదు."

"అతనికి అందరూ పరిచయస్తులే. ఆ అంతస్తుని దాటి ఎవ్వరూ స్నేహితులు కాలేదు."

"సికింద్రాబాద్‌కి ఒంటరిగా వచ్చాడు. ఒంటరి జీవితాన్ని గడుపుతున్నాడు."

"ఎక్కడ పుట్టాడో, ఎక్కడ పెరిగాడో, ఎక్కడ విద్య నభ్యసించాడో ఎవ్వరికీ తెలియదు."

"ఎప్పుడూ ఇంగ్లీషు మాట్లాడుతాడు. నిమిషానికి ఒక మాట చొప్పున, నోటమాట పెగులుతుంది."

"సహాయ్‌కి ఏ యితర భాషగాని వచ్చినట్లు కనపడదు. అతని మాతృభాష ఏమిటో ఎవ్వరికీ తెలియదు."

"సర్వర్లు, చివరకి పనిమనుషులతో కూడా ఇంగ్లీషులోనే మాట్లాడుతాడు. వాళ్ళు తమ తమ మాతృభాషల్లో జవాబులు చెబితే బిత్తరచూపులు చూస్తాడు."

"ఇంగ్లీషుతో పని గడవనప్పుడు సంజ్ఞలతో వెళ్ళ దీస్తాడు."

"ఒకటవ తేదీన జీతం రావటంతోనే మొదటభోజనం కూపన్లు కొంటాడు. హోటల్‌రూమ్ బాడుగ-చెల్లిస్తాడు. చాకలి మంగలి ఖర్చులుపోను, మిగిలినజీతం పదవతేదీకల్లా బీరు తాగి వ్యయపరుస్తాడు."

"ఆ తరువాత హోటల్‌గది నుంచి ఎక్కడికీ కదలడు. ఏ పరిచయస్తుల్నీ కలుసుకోడు."

"రూపాయికి సేరు చొప్పున పాత ఇంగ్లీషు దిన పత్రికలూ, మాస వార పత్రికలూ కొంటాడు. డ్యూటీకి వెళ్ళినప్పుడు తప్ప, మిగిలిన కాలమంతా ఆ పాతపత్రికలతో గడుపుతాడు."

"పత్రికలు ఎప్పటివనే ప్రసక్తి వుండదు. కొన్ని సంవత్సరాల క్రితంవైనా, అతనికి అభ్యంతరం ఉండదు. ఆ పత్రిక లన్నింటినీ విచక్షణ లేకుండా మొదటి పేజీ నుంచి ప్రింటెడ్ అండ్ పబ్లిష్డు వరకు చదివేస్తాడు."

తను లోగడ విన్న సంగతుల్ని బట్టి మెదడు, సహాయ్ రూపకల్పన చేసింది.

చివరికి తన ఆ రూపకల్పనతో తానే సంతృప్తి పొంద లేక పోయింది. వెంటనే దానిని చెరిపివేసింది. ఒక్కొక్క భావానికి, ఒక్కొక్క సహాయ్ చొప్పున ఎన్నో మానవా కృతుల్ని సృష్టించుకుంది. ముందుకు సాగుతున్నకొద్దీ, ఆ ఆకృతులు శూన్యంలో విలీనం కావడం మొదలెట్టాయి.

కాళ్ళు చురుకుగా ముందుకు అడుగులు వేస్తూనే ఉన్నాయి. కొంత కాలానికి ఆసాంతం శరీరమే నడకగా మారింది.

ఇంతలోనే దారిలో రఘు కనపడ్డాడు.

"నీకు సహాయ్ తెలుసు కదూ?"

"ఆఁ, ఎందుకు?"

"ఎంతో కాలంనుంచి, నాకు అతన్ని కలుసుకోవాలని ఉంది, వెడుదాం, వస్తావా?"

"నీకు మతేమైనా పోలేదు కద?"

"అంటే?"

"అంటే, నీకీ సంగతి తెలియదన్నమాట."

"సంగతేముంది తెలియడానికి?"

"నిన్న నాగపూర్ దగ్గర ఇండియన్ ఏర్‌లైన్సు విమానం ఒకటి పడిపోయింది. ఆ క్రాష్ లాండింగ్‌లో సహాయ్ మరణించాడు."

ఎందుకో రఘు మాటల్ని నిలుచున్న పాటున నమ్మ లేకపోయాను.

"నిజంగానా?" అని నాలోని సందేహాన్ని ధ్వనించాను.

"నా మాటపైన నీకు నమ్మకం లేదా?"

ఎందుకో, అప్పటికీ నాకు నమ్మకం కుదరలేదు.

"అబద్ధం – పచ్చి అబద్ధమ"ని గట్టిగా అరిచాను.

నా అరుపుకి రఘు బిత్తరపోయాడు.

"నా మాటల పైన విశ్వాసం లేకపోతే, ఈ రోజు పేప రేదైన చూడు. నిజం నీకే తెలుస్తుంది" అని రఘు తన దారిని తాను వెళ్లిపోయాడు.

పిడుగుకు మల్లే పడిన ఆ వార్తకి తట్టుకోలేక, ఉత్త
క్షణంలోనే పేపర్ కొన్నాను.

ఆతురతగా పేపర్ తెరిచాను. పతాక శీర్షికలో
ఆ వార్త కనపడింది. గబగబా చదివాను.

నిజం తెలిసింది.

సహాయ్ ఇక లేడు.

సహాయ్‌ని నేను ఎన్నడూ చూడలేదు, ఇక మ
దెన్నడూ చూడబోను.

ఎందుకో ఆప్త మిత్రుడిని కోల్పోయినట్లనిపించింది.

దారిలో మెదడు చేసిన రూపకల్పన, నా హృదయాని
శాశ్వతంగా హత్తుకుపోయింది. అదే చివరకు నాకు మిగిలిం
అదే నా పెన్నిధి, అదే నా సర్వస్వం.

సహాయ్ అకాలమరణానికి మిత్రు లెవ్వరూ, ఎన్నడ
చింతింపలేదు.

నాకూ ఎన్నడూ, చింతింపవలసిన అవసరం కనపడలే

మిత్రులం కులాసాగా, ఏదైనా పానీయం పుచ్చుకుం
న్నప్పుడు, సహాయ్ స్మృతి చిహ్నంగా ఒక ఖాళీగ్లాస్
కొంత పానీయం పోసి, టేబుల్ పైన ఉంచుతాము ...దా
ఎవరమూ ముట్టుకోము. పానీయాలు పుచ్చుకోవడమైన
వాత వెయిటర్ మా ఖాళీ గ్లాసులతో పాటు ఆ గ్లాసునికూ
తీసుకొని వెడుతాడు. అంతే—

ఈ తతంగం, మాకు ఒక ఆచారంగా వెలిసింది. అ
టికీ, ఇప్పటికీ, ఈ ఆచారాన్ని పాటిస్తూనే ఉన్నాం.

★

ర

ి

ఖం

ానికి
ంది.

ఊా

లేదు.
ంటు
స్లో
దాన్ని
వ తర
కూడ

అప